# తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం






హైదరాబాద్, విజయవాడ | శుక్రవారం | 03-04-2026 | పేజీలు : 6


తమ ప్రభుత్వం 'నాగరిక్ దేవో భవ' అనే ప్రధానమైన పాలనా మంత్రంతో పని చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా భారత్ దూసుకెళ్తోందని, ఈ తరుణంలో ప్రజా సర్వీసులనూ అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 'నాగరిక్ దేవో భవ' మంత్రంతో పౌర కేంద్రక ప్రజా సర్వీసులను తమ సర్కారు విస్తరిస్తోందన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'కర్మయోగి సాధనా వారోత్సవం 2026' ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు యావత్ దేశంలోని అన్ని స్థాయిల సివిల్ సర్వెంట్లు పౌర కేంద్రక ప్రజా సర్వీసులనే అందిస్తున్నారని ఆయన తెలిపారు. 'నాగరిక్ దేవో భవ' మంత్రంతోనే వారంతా ప్రజల విన్నపాలకు స్పందిస్తున్నారని, సహాయాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పని సామర్థ్యాన్ని పెంచేందుకు కర్మయోగి సాధనా వారోత్సవం దోహదం చేస్తుందని మోదీ చెప్పారు. పౌరుడే దేవుడు అనే ప్రాథమిక సూత్రం ప్రాతిపదికన ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా సర్వీసులను మరింత మెరుగ్గా మార్చడానికి, ప్రజలకు ఉపయోగకరంగా మల్చడానికి నిత్యం తమ ప్రభుత్వం శ్రమిస్తోందని వెల్లడించారు.

## మా ప్రభుత్వం పాలనా మంత్రం
# 'నాగరిక్ దేవో భవ'

- పౌర కేంద్రక ప్రజా సర్వీసులే లక్ష్యం : ప్రధాని మోదీ
- కర్మయోగి సాధనా వారోత్సవం 2026
- పౌరుడే దేవుడు అనే ప్రాథమిక సూత్రం ప్రాతిపదికపైనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడి



కేరళలో బీజేపీకి మద్దతు పెరుగుతుందని, తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం ఇందుకు నిదర్శనమన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోందని స్పష్టమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కేరళలోని బీజేపీ బూత్ కార్యకర్తలతో వర్చువల్‌గా సమావేశమై ప్రసంగించారు. "ఈ ఎన్నికల్లో బీజేపీ–ఎన్‌డీఏకు మద్దతు పెరుగుతోంది. తిరువనంతపురం ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. ఇప్పటివరకు ఎలాంటి దుష్పరిపాలన జరిగినా, అధికారాన్ని పంచుకోవచ్చని వామపక్ష, కాంగ్రెస్ పార్టీలు రెండూ భావించేవి. అయితే, ఆ భావనను తిరువనంతపురం బద్దలుకొట్టింది. దీని ఫలితంగానే యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఇప్పుడు ఒకరిపై ఒకరు కాకుండా బీజేపీపైనే తమ దాడులను కేంద్రీకరిస్తున్నాయి. యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు." అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే సందర్భానికి తగ్గట్టుగా రాణించాల్సి ఉంటుందన్న ప్రధాని మోదీ, కేరళ బ్యాటర్ సంజు శాంసన్‌ను ప్రస్తావించారు. "సంజు శాంసన్ ప్రదర్శనల్లో మనం దీనిని తరచుగా చూస్తుంటాం. ప్రపంచ కప్ సమయంలో, టోర్నమెంట్ కీలకమైన నాకౌట్ దశకు

మిగతా 2లో

మేం చేసిన వాగ్దానాలతో యమధర్మరాజుకు పనిలేకుండా పోయింది :

## రాహుల్ కీలక వ్యాఖ్యలు

- ఎన్నికల ప్రచారంలో బస్సులో ప్రయాణించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- యమధర్మరాజు వేషధారణతో ఉన్న వ్యక్తితో సంభాషించిన రాహుల్



కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో తమ కూటమి చేసిన హామీల వల్ల యమధర్మ రాజు అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. తమ హామీల్లో ఒకటైనా 'ఉమెన్ చాందీ ఆరోగ్య బీమా పథకం' ద్వారా ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తారని, దానివల్ల యమధర్మ రాజుకు అసలు పనే ఉండదని యమరాజు అన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. తాను బస్సులో

మిగతా 2లో

## రక్షణ ఎగుమతుల్లో
# భారత్ రికార్డు

- 2025-26లో రూ.38,424 కోట్ల విలువైన ఉత్పత్తులు సరఫరా
- రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ సరికొత్త మైలురాయి
- ప్రపంచానికి ఆయుధాలను సరఫరా చేసే కీలక దేశంగా ఇండియా
- ప్రభుత్వ రంగ సంస్థలు వాటానే ఎక్కువ



2లో

## విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే :
# రాజ్యసభలో తెలంగాణ ఎంపీల డిమాండ్

- రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ
- తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ ఎంపీలు
- 12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదన్న రేణుకా చౌదరి



2లో



## ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది

- తక్కువ సమయంలో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందన్న ముఖ్యమంత్రి
- ప్రాజెక్టు నిర్మాణంలో ఇది అత్యంత కీలకమన్న ముఖ్యమంత్రి
- తక్కువ సమయంలో పూర్తి చేశారంటూ అధికారులకు కితాబు

2లో

# ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ప్రారంభం



- ప్రతి భూమికి 'భూధార్' నెంబర్-మంత్రి పొంగులేటి

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రాష్ట్రంలో భూ సంబంధిత సేవలను పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను సమన్వయం చేస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని విఠాయిపల్లి గ్రామంలో జరిగిన వార్డు సభలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో



2లో

## నమ్మకానికి, మానవత్వానికి
# భారత్ నిలయం

- ఇండియాపై ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి ప్రశంసలు
- లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభ
- హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్
- ఈ క్రమంలో భారత్‌పై ప్రశంసలు

చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై

## కల్వకుంట్ల కవిత ఆగ్రహం..



## రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



2

# మేం చేసిన వాగ్దానాలతో యమధర్మరాజుకు పనిలేకుండా పోయింది: రాహుల్ కీలక వ్యాఖ్యలు

ప్రయాణిస్తున్న సమయంలో ఈ వింత సన్నివేశం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో, రాహుల్ ప్రయాణిస్తున్న బస్సులో యమధర్మరాజు వేషధారణతో ఓ వ్యక్తితో సంభాషించారు. “నేను నిన్న కేరళలోని బాలుస్సెరీలో బస్సులో ప్రయాణిస్తుండగా యమరాజును కలిశాను.

నన్ను, నాతో పాటు ఉన్న ఇతర యూడీఎఫ్ నాయకులను చూసి ఆయన పెద్దగా సంతోషించలేదు. ఎందుకంటే 'ఉమెన్ చాందీ ఆరోగ్య బీమా పథకం' ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య కవరేజీ కల్పిస్తామని యూడీఎఫ్ హామీ ఇచ్చింది. దీనివల్ల యమరాజుకు పని లేకుండా పోతుంది.

కానీ త్వరలోనే మేం ఆయనకు వేరే ఉద్యోగం చూపిస్తాం“ అని రాహుల్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**యూడీఎఫ్ హామీల వల్ల నాకు పనిలేకుండా పోతుంది!**

ఇక, రాహుల్ గాంధీ పోస్ట్ చేసిన వీడియోలో కనిపించే వ్యక్తి, గదను చేతబట్టిన 'యమ ధర్మరాజు'. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రవేశపెట్టిన హామీల గురించి ఆయన ప్రస్తావించారు. అయితే, యూడీఎఫ్ హామీల్లో ఒకటైన రూ.25 లక్షల బీమా పథకం కారణంగా ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తారని, తద్వారా తనకు పని లేకుండా పోతుందని రాహుల్ గాంధీతో ఆయన అన్నారు.

**వైద్యపరమైన సంక్షోభం వల్ల ఇబ్బంది పడకూడదు!**

ఇదిలా ఉండగా, కేరళ ఎన్నికలకు సంబంధించి 5 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ బాలుస్సెరీ ప్రచార కార్యక్రమం అనంతరం బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఈ ఆసక్తికర అంశం జరిగింది. అంతకుముందు, కూడా రాహుల్ 5 గ్యారంటీల గురించి మాట్లాడారు.

“కేరళలో ఏ కుటుంబం కూడా వైద్యపరమైన సంక్షోభం వల్ల ఇబ్బంది పడకూడదు. అయితే, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రూ. 25 లక్షల కవరేజీ వల్ల ఏ కుటుంబానికి ఆర్థిక భారాన్ని మోయాల్సిన పరిస్థితి ఏర్పడదు. అనారోగ్యం ఏ కుటుంబ ఆత్మగౌరవాన్ని, పొదుపును హరించకుండా మేం భరోసా కల్పిస్తున్నాం. ఆరోగ్య సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి హక్కు. ప్రతి కేరళీయుడికీ ఆ హక్కును సాకారం చేసేందుకు యూడీఎఫ్ కట్టుబడి ఉంది“ అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

**కేరళ అసెంబ్లీ ఎన్నికల సమరం**

కాగా, కేరళలోని బస్సుల్లో మహిళలందరికీ ఉచిత ప్రయాణం, కళాశాలకు వెళ్లే విద్యార్థినులకు నెలకు రూ. 1,000 ఆర్థిక సహాయం, అలాగే సంక్షేమ పింఛన్లను నెలకు రూ. 3,000కు పెంచడం వంటి ఐదు 'ఇందిరా హామీలను' యూడీఎఫ్ ప్రకటించింది. వీటితో పాటు, మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ పేరుతో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని అందించే పథకాన్ని, అలాగే చిన్న వ్యాపారాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను అందించనున్నట్లు కూడా యూడీఎఫ్ హామీ ఇచ్చింది. కేరళలో 140 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది.

# రక్షణ ఎగుమతుల్లో భారత్ రికార్డు

రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకునే దేశంగా ఉన్న భారత్, ఇప్పుడు ప్రపంచానికి ఆయుధాలను సరఫరా చేసే కీలక దేశంగా ఎదుగుతోంది. దీంతో రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఎగుమతులు గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.38,424 కోట్ల మార్కును దాటినట్లు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు.

ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.దగత ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోలిస్తే, ఈ ఏడాది రక్షణ ఎగుమతుల్లో 62.66% వృద్ధి నమోదైనట్లు ఆయన తన పోస్టులో వెల్లడించారు. గత ఏడాది ఎగుమతులు సుమారు రూ.24,000 కోట్లుగా ఉండగా, 2025-26లో అదనంగా రూ.14,802 కోట్ల విలువైన ఎగుమతులు పెరిగినట్లు ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'మేక్ ఇన్ ఇండియా' , 'ఆత్మనిర్భర భారత్' నినాదాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని వివరించారు. ఈ మైలురాయిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ కీలక పాత్ర పోషించాయని రక్షణ మంత్రి చెప్పారు.మొత్తం ఎగుమతుల్లో డిఫెన్స్ పీఎస్‌యుల వాటా 54.84శాతం కావడం గమనార్హం. ప్రభుత్వ రంగ సంస్థలు తమ సాంకేతికతను ఆధునీకరించుకోవడంలో సాధించిన పురోగతికి ఇది నిదర్శనమన్నారు. రక్షణ ఎగుమతుల్లో ప్రైవేటు రంగం 45.16శాతం. స్టార్టప్‌లు, భారీ పరిశ్రమలు రక్షణ తయారీ రంగంలోకి రావడం వల్ల పోటీతత్వం పెరిగి, నాణ్యమైన ఉత్పత్తుల సరఫరా జరుగుతోంది. రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రైవేటు రంగం వాటా 25శాతం కాగా, రాబోయే కాలంలో ఇది 50శాతానికి పెరుగుతుదని ప్రభుత్వం భావిస్తోంది.భారత నౌకాదళం సాధించిన పురోగతిని రాజ్ నాథ్ సింగ్ ప్రత్యేకంగా తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం భారత నౌకాదళం కోసం ఆర్డర్ చేసిన ప్రతి యుద్ధనౌక, సబ్‌మెరైన్ భారతీయ షిప్‌యార్డుల్లోనే తయారవుతున్నాయని చెప్పారు. భారత నౌకాదళం ఇప్పుడు కేవలం కొనుగోలు చేసే పరిస్థితిలో లేదని, స్వయంగా నిర్మించుకునే స్థాయికి ఎదిగినట్లు చెప్పారు.

**85 కంటే ఎక్కువ దేశాలకు సరఫరా**

భారత్ తయారు చేస్తున్న తేలికపాటి యుద్ధ విమానాలు, బ్రహ్మోస్ క్షిపణులు, పినాక మల్టీ-బారెల్ రాకెట్ లాంచర్లు, రాడార్లు, వివిధ రకాల యుద్ధనౌకలకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతోంది. సుమారు 85 కంటే ఎక్కువ దేశాలకు భారత్ ప్రస్తుతం రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోంది. భారతీయ ఉత్పత్తులు తక్కువ ధరలో ఉంటూనే, అత్యున్నత సాంకేతికతను కలిగి ఉండటం ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోంది.

**ఆర్థిక వ్యవస్థకు ఊతం**

రక్షణ రంగంలో భారత్ సాధిస్తుందని పురోగతి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతానిస్తోంది. ఎగుమతులు పెరగడం వల్ల దేశంలోకి భారీగా విదేశీ నిధులు వస్తున్నాయి. తయారీ రంగం విస్తరించడంతో లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. పెద్ద రక్షణ ప్రాజెక్టుల వల్ల వాటికి విడిభాగాలు సరఫరా చేసే వేలాది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు లబ్ధి పొందుతున్నాయి. 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు చేర్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా ముందుకెళ్తోంది. 2024 -25లో దేశీయ రక్షణ ఉత్పత్తి రూ.1.50 లక్షల కోట్లు దాటింది. అయితే ఉత్పత్తిని మరింత పెంచి, దిగుమతులపై ఆధారపడటాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలనే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది.

# విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే : రాజ్యసభలో తెలంగాణ ఎంపీల డిమాండ్

రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలో తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. 12 ఏళ్లు అవుతున్నా విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని వారు వాపోయారు. ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు దక్కడం లేదని వారు కేంద్రంపై మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో అమలుకాని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే : విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి గుర్తు చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని, ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని, 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపకంపై రెండు రాష్ట్రాలు సంతృప్తిగా లేవని రేణుకా చౌదరి తెలిపారు. ఏపీ, తెలంగాణ ప్రజలు కవలపిల్లల వంటివారని, కలిసే ముందుకు సాగక తప్పదని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీతో సఖ్యత వల్ల ఏపీ కొంతవరకు సాధించుకుంటోందని, నాలుగైదు గ్రామాలు ఏ రాష్ట్రానికీ చెందకుండా పోయాయని గుర్తు చేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్నా ఆ గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత కాలపరిమితితో విభజన హామీలు అమలు చేయాలని, పారదర్శక విధానంలో విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.47 లక్షల కోట్ల విభజన ఆస్తుల పంపకాలు పూర్తికాలేదని తెలిపారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలాడుతోందని, విభజన హామీలు అమలు చేయనందున 2 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

“కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల విధాన పక్షవాతం, కపటత్వం ఎలా ఉందంటే అప్పటి ముఖ్యమంత్రి మూడు రాజధానుల కోసం చేసిన డిమాండ్‌ను వీరు సమర్థించారు. అది ఎక్కడైనా విన్నారా? దీనివల్ల 12 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయింది. జాతీయ సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అవి పూర్తిగా ఏర్పడ్డాయా? దుగరాజపట్నంలో ప్రధాన ఓడరేవు నిర్మిస్తామని వాగ్దానం చేశారు. కానీ అది నెరవేరలేదు. కడపలో ఉక్కు కర్మాగారం అదృశ్యమైంది. రైల్వే జోన్ హామీ దశాబ్దం తర్వాత ఇప్పుడు కుంటుకుంటూ వస్తోంది. 1.42 లక్షల కోట్ల రూపాయల ఉమ్మడి ఆస్తుల విభజన ఇప్పటికీ జరగలేదు. విద్యుత్ బకాయిల వివాదం పరిష్కారానికి ఒక తటస్థ విభాగం అవసరం. ఇంతవరకు ఏమీ చేయలేదు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు తక్కువ నీరు అందుతోంది. మేము ఆంధ్రకు నీరు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం లేదు. షెడ్యూల్ 8లోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థల ఏర్పాటు తెలంగాణకు పూర్తి చేయలేదు. తెలంగాణలోని రామగుండం ప్లాంట్.. తెలంగాణ ప్రభుత్వం, ఎన్టీపీసీ మధ్య స్పష్టమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందం లేకపోవడం వల్ల నిలిచిపోయింది. తెలంగాణకు వాగ్దానం చేసిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు“

**హామీలు అమలు చేయాలని డిమాండ్ :** కేసీఆర్ చేసిన ఎంతో పోరాటం వల్ల తెలంగాణ సాకారమైందని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదామని, అన్నదమ్ముల్లా కలిసుందాం అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారని, తెలంగాణ మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదని ఆరోపించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేకసార్లు అన్నారని, ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దని డిమాండ్ చేశారు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇవాళ దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం :** రాజ్యసభలో కాళేశ్వరం అంశంపై సురేశ్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.సీఆర్‌పాటిల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి కేంద్రమంత్రి ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని సురేశ్‌రెడ్డి తెలిపారు. రూ.లక్ష కోట్లు నదిలో కొట్టుకుపోయాయని కేంద్రమంత్రి మాట్లాడారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక్క డ్యామ్ మాత్రమే కాదని, ఒక్క డ్యామ్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. తెలంగాణతో పాటు ఏపీ కూడా అభివృద్ధి చెందాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం ఏపీ వాళ్లతో పాటు ఎంతోమందికి గమ్యస్థానంగా ఉందని పేర్కొన్నారు. సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా వాడుకున్నదని విమర్శించారు. కనీసం ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను జైళ్లో పెడతానన్న రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారని ప్రశ్నించారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారని, దస్త్రాలు పట్టుకుని సోనియాగాంధీ ఇంటికి కేసీఆర్ వెళ్లారని పేర్కొన్నారు.

## నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం

భారత్‌పై ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఇండియాలో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హాకీం ఇలాహి ప్రశంసలు కురిపించారు. నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయమని కొనియాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభలో అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో విలేకరులలో మాట్లాడుతూ భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

**'ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారు' :**

దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారని అబ్దుల్ మజీద్ హాకీం వ్యాఖ్యానించారు. అయతుల్లా ఖమేనీ సంతాప సభకు భారత ప్రజలు స్వేచ్ఛతో వచ్చారని తెలిపారు. ఈ ప్రజలను ఎవరూ బలవంతం చేయలేదన్నారు. ఇది నమ్మకానికి, మానవత్వానికి, నైతికతకు భారత్ నిలయమని తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు.

**ఖమేనీ సంతాప సభలో పాల్గొన్న అబ్దుల్ మజీద్**

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడులే పశ్చిమాసియా సంఘర్షణకు దారితీశాయి. అయితే అయతొల్లా అలీ ఖమేనీ మృతికి వ్యతిరేకంగా భారత్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజాగా యూపీలోని లఖ్‌నవూలో అయతొల్లా ఖమేనీ సంతాప సభను ఏర్పాటు చేయగా, అందులో ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హాకీం ఇలాహి పాల్గొన్నారు.

**అమెరికా-ఇజ్రాయెల్ కలిసి అకారణంగా ఇరాన్‌పై దాడులు : మొజ్తబా ఖమేనీ**

మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని కోరారు. తమ దేశంపై అమెరికా-ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే ఆ రెండు దేశాలు ఇరాన్‌పై కొనసాగిస్తున్న నీచమైన, దురాక్రమణ దాడులపై మండిపడ్డారు.

**'ఆ దాడులతో ఇరాన్‌లో పర్యావరణం కూడా దెబ్బతింది'**

యూఎస్- ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణం కూడా దెబ్బతిందని మొజ్తబా ఖమేనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అభివృద్ధిని విస్తరించడం, ఇరాన్ ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో పూర్తి చేసిందని ప్రశంసించారు. ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు. డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తిచేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితమిస్తామని పునరుద్ఘాటించారు.గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మా ప్రభుత్వం పాలనా మంత్రం 'నాగరిక్ దేవో భవ'

చేరుకున్నప్పుడు అతడి ప్రదర్శన పతాక స్థాయికి చేరింది. ఆరంభం నుంచి ముగింపు వరకు అతడి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయి. ఇవి ఒక నిజమైన క్రీడాకారుడి లక్షణాలు. ఒక గొప్ప ఆటగాడు తన జట్టుకు అత్యంత అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ రాణిస్తాడు. అదేవిధంగా ఓటింగ్ రోజున, ప్రతి ఇంటినీ చేరుకోవడానికి మనం చేసే ప్రయత్నాలు మరింత బలంగా ఉండాలి. ఈ సమయంలోనే మీ అంకితభావం అత్యంత ముఖ్యం. విజయాన్ని సాధించడానికి మీరు అదనపు గంటలు పనిచేయాల్సి రావచ్చు.“ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ప్రారంభం

నాయకత్వంలో రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. భూభారతి పోర్టల్‌ను మొదటగా 45 రోజుల పాటు పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులతో తరువాత ప్రతి జిల్లాలో ఒక మండలంలో అమలు చేస్తామని వెల్లడించారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంతో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట,సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రాయోగికంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ పోర్టల్ ద్వారా ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా,తమ స్మార్ట్‌ఫోన్ ద్వారానే అన్ని భూ సంబంధిత సేవలను పొందగలరని మంత్రి పేర్కొన్నారు.ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేకంగా 'భూధార్' నెంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి కారణంగా పెండింగ్‌లో ఉన్న 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాగు చేస్తున్న భూములకు సంబంధించి యాజమాన్య హక్కులు కల్పించే దిశగా సవరణలు చేసి జీవో జారీ చేసినట్లు వెల్లడించారు. గ్రామాల నుండి మున్సిపాల్టీలుగా మారిన ప్రాంతాల్లో కూడా ఈ సదుపాయం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోల నియామకం చేపట్టినట్లు తెలిపారు. రెండు విడతల్లో 5300 మందికి శిక్షణ ఇచ్చి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించినట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతతో 411 రోవర్ యంత్రాల ద్వారా ఖచ్చితమైన భూసర్వేలు నిర్వహిస్తున్నామని, త్వరలో మరిన్ని యంత్రాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.అలాగే ఈ నియోజకవర్గ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయ భవనాలకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం..

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.

టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.. KP.

## రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు.

రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు..

## న్యాయాధికారులనే నిర్బంధిస్తారా? బంగాల్ ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**- న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

**- దీనిపై వివరణ ఇవ్వాలంటూ హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ!**




ఎస్ఐఆర్ విధుల్లో భాగంగా బంగాల్‌లోని మాల్దా జిల్లాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి అని ధర్మాసనం అభివర్ణించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎమ్ పంచోలీతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

బంగాల్‌లో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఈ ఘటనపై తగిన వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ చేశారు. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బందించాయని, ఈ అర్ధరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని సీజేఐ తెలిపారు. ఇది న్యాయాధికారులను భయపెట్టడమే కాకుండా కోర్టు అధికారాన్ని నేరుగా సవాలు చేయడమేనని ధర్మాసనం పేర్కొంది. న్యాయాధికారులపై మానసిక దాడులకు పాల్పడేందుకు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పింది. జ్యుడీషియల్ అధికారుల భద్రత కల్పించడంతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏ విచారణ కోరేందుకు ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. “జ్యుడీషియల్ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బకొట్టి ఎస్ఐఆర్ ప్రక్రియను ఆపేందుకు కుట్రపూరితంగా ఈ ఘటనకు పాల్పడ్డారు. ఆందోళనకారుల ఘెరావ్ గురించి మధ్యాహ్నమే సమాచారం అందినా, రాష్ట్ర అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సాయం కోసం స్వయంగా కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్, రాష్ట్ర హోం సెక్రటరీ, డీజీపీకి ఫోన్ చేయాల్సి వచ్చింది. వారి నుంచి ఆదేశాలు అందినా జిల్లా సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లలేదు. రాత్రి 11 గంటల వరకూ వారికి ఎలాంటి సాయం అందలేదు. ఈ ఘటనలో రాష్ట్ర అధికారుల ప్రవర్తన అత్యంత బాధాకరం. ఇది కోర్టు అధికారాన్ని సవాల్ చేసినట్లే. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి మేం ఎన్నటికీ అనుమతించబోం. బంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారు. తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదనుకుంటున్నారా? ఈ ఘటనను నేను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదృష్టకరం.“

# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి





ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పరిధిలోని ఎమర్జెన్సీ, మెడికల్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డులను తిరుగుతూ వార్డులో ఉన్న పేషంట్లతో మాట్లాడుతూ డాక్టర్, సిబ్బంది వైద్యం మంచిగా అందిస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న వైద్యం గురించి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సమయానికి వైద్య సేవలు అందించాలని అన్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని, కాల పరిమితి అయిపోయిన మందులను తొలగించాలని సూచించారు. ప్రతి నెల ఆసుపత్రిలో ఎన్ని డెలివరీ లు జరుగుతున్నాయని ఆరా తీస్తూ, ఈ నెలలో ఎన్ని ఈ.డి.డి లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలతో తరచూ మాట్లాడుతూ వారి ఆరోగ్యం ఎలా ఉందని ట్రాక్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేస్తున్నారని గర్భిణీలకు ఆశ వర్కర్ లు అవగాహన కల్పించి అందరూ కూడా 100 శాతం డెలివరీ లు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని పరిసరాలలో మట్టి ,చెత్త తొలగించి చెట్ల మొక్కలు నాటలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,,మనోహర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండీఎంఏ డ్రగ్ ప్యాడ్లింగ్ కేసు బస్ట్ - ఎస్.ఓ.టీ ఎల్.బీ.నగర్ జోన్, నాగోలు పోలీస్‌లు,మల్కాజిగిరి కమిషనరేట్



## -25.65 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం. ఇద్దరు నిందితులు అరెస్ట్

**ఎల్బీనగర్, ఏప్రిల్ 02,తేహెల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
నిందితుల వివరాలు:జునైద్ రజా సిద్దిఖీ తండ్రి లేట్ జావీద్ రజాక్, వయసు: 36 సంవత్సరాలు, ఉద్యోగం: సేల్స్ మేనేజర్ చిరునామా: 9-4-87/దీ, మైనర్ రెసిడెన్సీ, అల్ కరీమ్ కాలనీ, టోలిచౌకి, మెహదీపట్నం, హైదరాబాద్. సునీల్ సుబ్బా జానీ తండ్రి సంజయ్ సుబ్బా, వయసు: 29 సంవత్సరాలు, ఉద్యోగం: బార్ టెండర్/షెఫ్, చిరునామా: ఫ్లాట్ నెం.103, విజయ రెసిడెన్సీ, రోడ్ నెం.1, సన్ సిటీ, బండ్లగూడ, హైదరాబాద్ (స్థిర నివాసం: కలకత్తా). స్వాధీనం చేసిన వస్తువులు:ఎండీఎంఏ డ్రగ్ ఉ 25.65 గ్రాములుమొబైల్ ఫోన్లు ఉ 03నగదు ఉ రూ. 5,190/- హోండా ఆక్టివా వాహనాలు



ఉ 02 చిన్న తూకం యంత్రం ఉ 01మొత్తం విలువ: రూ. 3,61,990/-సంఘటన వివరాలు:ఇద్దరు నిందితులు స్నేహితులు. గతంలో సన్ సిటీ, ఖాళీ మందిర్, బండ్లగూడలో ఒక రెస్టారెంట్ నిర్వహించేవారు. అదే ప్రాంతంలో నివసించే మొహమ్మద్ అన్సారి అనే వ్యక్తికి డ్రగ్ ప్యాడ్లర్లతో పరిచయాలు ఉన్నాయి. అతను హిమాచల్ ప్రదేశ్ నుండి ఎండీఎంఏ డ్రగ్‌ను తెప్పించి, రాజు ద్వారా ఈ నిందితుల సహాయంతో హైదరాబాద్‌లో విక్రయిస్తూ సులభంగా డబ్బు సంపాదించేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు, 01.04.2026 సాయంత్రం సమయంలో హోండా ఆక్టివా వాహనాలు ( టీఎస్ -08- ఈ ఎల్ -3973 టీఎస్-07- ఇవి -6557) పై వచ్చిన ఇద్దరు అనుమానితులను నాగోలు ఎక్స్ రోడ్ వద్ద గుర్తించి పట్టుకున్నారు. మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా, వాహన డిక్కీలలో నల్ల రంగు బ్యాగ్‌లో పాలిథిన్ కవర్లలో దాచిన ఎండీఎంఏ డ్రగ్ లభించింది. స్వాధీనం చేసిన డ్రగ్ బరువు 25.65 గ్రాములు గా నిర్ధారించబడింది, ఇది నిషేధిత మత్తు పదార్థం. తదుపరి దర్యాప్తులో, నిందితులు సులభంగా డబ్బు సంపాదించడానికి కస్టమర్లకు ఎండీఎంఏ డ్రగ్ విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ డ్రగ్‌ను మొహమ్మద్ అన్సార్ మరియు రాజు హిమాచల్ ప్రదేశ్ నుండి తెప్పించి సరఫరా చేస్తున్నారని వెల్లడైంది. ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న మొహమ్మద్ అన్సార్ మరియు రాజును పట్టుకోవడానికి చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్‌ఓటీ ఎల్‌బీ నగర్ జోన్ మరియు నాగోలు పోలీస్‌ల సమర్థవంతమైన చర్యల వలన ఈ డ్రగ్ రవాణా కార్యకలాపం అడ్డుకోవడం సాధ్యమైంది. మల్కాజిగిరి పోలీస్‌లు డ్రగ్ నియంత్రణకు కట్టుబడి, డ్రగ్ అవగాహన కార్యక్రమాలతో పాటు ఈ సమస్యను నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. డ్రగ్ సరఫరా శృంఖలాన్ని భంగం చేసి, ప్యాడ్లర్లు మరియు వినియోగదారులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సమస్యను నియంత్రించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి.డ్రగ్ సంబంధిత సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు తెలియజేయాలి. ఈ అరెస్టులు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, అలాగే కె. మనోహర్, డి సి పి ఎస్ ఓ టి, బి. అనురాధ, ఐపీఎస్ డిసిపి ఎల్‌బీ నగర్ జోన్, మరియు ఎం.డి. షాకిర్ హుస్సేన్, అదనపుడి సి పి ఎస్ ఓ టి, ఎల్‌బీ నగర్ మార్గదర్శకత్వంలో నాగోలు పోలీస్ సిబ్బంది చేత నిర్వహించబడినవి. ప్రజా సంబంధాల అధికారి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్

# శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం.


**ఎల్బీనగర్,మన్సూరాబాద్, ఏప్రిల్ 02, తేహేల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ నందు నూతనంగా నిర్మించిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు మహాగణపతి మానసా దేవి సమేత శివ నాగేశ్వర స్వామి,కాలభైరవ,నవగ్రహ ,ధ్వజస్తంభం,శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేదమూర్తులు బ్రహ్మశ్రీ పడకండ్ల వెంకటాచార్య గురుకుల్ కరకమలముల మీదుగా జరిగిన యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,దేవాలయం చైర్మన్ టంగుటూరి నాగరాజు,జనరల్ సెక్రటరీ చంద్రారెడ్డి,ట్రెజరర్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఒడ్లగూడ, హైదరాబాద్ (స్థిర నివాసం: కలకత్తా). స్వాధీనం చేసిన వస్తువులు:ఎండీఎంఏ డ్రగ్ ఉ 25.65 గ్రాములుమొబైల్ ఫోన్లు ఉ 03నగదు ఉ రూ. 5,190/- హోండా ఆక్టివా వాహనాలు ఉ 02 చిన్న తూకం యంత్రం ఉ 01మొత్తం విలువ: రూ. 3,61,990/-సంఘటన వివరాలు:ఇద్దరు నిందితులు స్నేహితులు. గతంలో సన్ సిటీ, ఖాళీ మందిర్, బండ్లగూడలో ఒక రెస్టారెంట్ నిర్వహించేవారు. అదే ప్రాంతంలో నివసించే మొహమ్మద్ అన్సారి అనే వ్యక్తికి డ్రగ్ ప్యాడ్లర్లతో పరిచయాలు ఉన్నాయి. అతను హిమాచల్ ప్రదేశ్ నుండి ఎండీఎంఏ డ్రగ్‌ను తెప్పించి, రాజు ద్వారా ఈ నిందితుల సహాయంతో హైదరాబాద్‌లో విక్రయిస్తూ సులభంగా డబ్బు సంపాదించేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు,



01.04.2026 సాయంత్రం సమయంలో హోండా ఆక్టివా వాహనాలు ( టీఎస్ -08- ఈ ఎల్ -3973 టీఎస్-07- ఇవి -6557) పై వచ్చిన ఇద్దరు అనుమానితులను నాగోలు ఎక్స్ రోడ్ వద్ద గుర్తించి పట్టుకున్నారు. మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా, వాహన డిక్కీలలో నల్ల రంగు బ్యాగ్‌లో పాలిథిన్ కవర్లలో దాచిన ఎండీఎంఏ డ్రగ్ లభించింది. స్వాధీనం చేసిన డ్రగ్ బరువు 25.65 గ్రాములు గా నిర్ధారించబడింది, ఇది నిషేధిత మత్తు పదార్థం. తదుపరి దర్యాప్తులో, నిందితులు సులభంగా డబ్బు సంపాదించడానికి కస్టమర్లకు ఎండీఎంఏ డ్రగ్ విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ డ్రగ్‌ను మొహమ్మద్ అన్సార్ మరియు రాజు హిమాచల్ ప్రదేశ్ నుండి తెప్పించి సరఫరా చేస్తున్నారని వెల్లడైంది. ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న మొహమ్మద్ అన్సార్ మరియు రాజును పట్టుకోవడానికి చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్‌ఓటీ ఎల్‌బీ నగర్ జోన్ మరియు నాగోలు పోలీస్‌ల సమర్థవంతమైన చర్యల వలన ఈ డ్రగ్ రవాణా కార్యకలాపం అడ్డుకోవడం సాధ్యమైంది. మల్కాజిగిరి పోలీస్‌లు డ్రగ్ నియంత్రణకు కట్టుబడి, డ్రగ్ అవగాహన కార్యక్రమాలతో పాటు ఈ సమస్యను నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. డ్రగ్ సరఫరా శృంఖలాన్ని భంగం చేసి, ప్యాడ్లర్లు మరియు వినియోగదారులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సమస్యను నియంత్రించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి.డ్రగ్ సంబంధిత సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు తెలియజేయాలి. ఈ అరెస్టులు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, అలాగే కె. మనోహర్, డి సి పి ఎస్ ఓ టి, బి. అనురాధ, ఐపీఎస్ డిసిపి ఎల్‌బీ నగర్ జోన్, మరియు ఎం.డి. షాకిర్ హుస్సేన్, అదనపుడి సి పి ఎస్ ఓ టి, ఎల్‌బీ నగర్ మార్గదర్శకత్వంలో నాగోలు పోలీస్ సిబ్బంది చేత నిర్వహించబడినవి. ప్రజా సంబంధాల అధికారి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్

# కోళ్లపడకల్‌లో ఇంద్రమ్మ ఇళ్ల పండుగ - పడకంటి గణేష్ గృహప్రవేశానికి గ్రామ పెద్దల హాజరు.

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**
కోళ్లపడకల్,గురువారం:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కోళ్లపడకల్ గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గ్రామానికి చెందిన అనేకమంది లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పడకంటి యాదయ్య కుమారుడు పడకంటి గణేష్ తనకు మంజూరైన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పడకంటి గణేష్ మాట్లాడుతూ తన కుటుంబానికి ఇల్లు కల సాకారం చేసిన ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన సర్పంచ్ చేపంగి ప్రవీణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ లక్ష్మి,ఉపసర్పంచ్ ఆవుల మల్లేష్,వార్డు సభ్యులు,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇతర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్క పండగ ఇలాగే నిర్వహించుకోవాలి

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హనుమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్నారు. భువనగిరి నియోజకవర్గం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్క పండగ ఇలాగే నిర్వహించుకోవాలని అన్నారు. భువనగిరి ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి




భువనగిరి మున్సిపాలిటీలోని 22 వ వార్డులో కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ అధ్యక్షతన ప్రజా పాలన-పట్టణ ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డు సభ సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని అన్నారు. ఆసరా పెన్షన్లు, రైతు భరోసా, భీమా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. గత పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే ప్రజలకు రేషన్ కార్డులు అందాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. గతంలో భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఎలాంటి సదుపాయాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే 60 మంది వైద్యులతో సూపర్ స్పెషాలిటీ వైద్యం రోగులకు అందుతుందని అన్నారు. 25 కోట్ల రూపాయలతో జిల్లా కేంద్ర ఆసుపత్రి లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రోగులకు ఐ సి యూ సేవలతో పాటు ఆక్సిజన్ సదుపాయాలు కూడా అందుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. అడగగానే కమ్యూనిటీ హాలు మంజూరు చేస్తానని చెప్పినందుకు ఎమ్మెల్యే గారికి వార్డు ప్రజల తరపున కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ గారు, మునిసిపల్ చైర్ పర్సన్, తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ .వైస్ చైర్ పర్సన్, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు గారు, కౌన్సిలర్లు బర్రె పూజిత జహంగీర్ . బొంతల నర్సింహా . సుధగాని సరితా రాజు , నాయకులు పొత్నక్ ప్రమోద్ కుమార్ గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ . మునిసిపల్ మరియు ఇతర శాఖల అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ హనుమాన్ విజయోత్సవ శుభాకాంక్షలు: మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగా రావు



**కూకట్ పల్లి న్యూస్ తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 2** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ శ్రీ శ్రీ శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా లక్ష తమలపాకు పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ మాజీ కార్పొరేటర్ మతి మాధవరం రోజదేవి రంగారావు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు రమణ పంతులు, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల లక్ష్మణరావు, ముత్యాలు,వెంకటేష్, జగదీష్, రవీందర్, సంపత్, నరహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ చిరంజీవి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలి -- బద్దం నరేందర్ గౌడ్ (కొండ)



**ఎల్.బి.నగర్,నాగోల్, ఏప్రిల్ 02, తేహల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**హనుమాన్ జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని సహదేవ్ సింగ్ నగర్ హనుమాన్ ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగోల్బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం నరేందర్ గౌడ్ (కొండ)ఈ సందర్భగా మాట్లాడుతూ..శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బద్దం నరేందర్ గౌడ్ అన్నారు. అసాధ్యమైన కార్యాలను సుసాధ్యం చేసే కార్యసాధకుడు.భయాలను పోగొట్టి ధైర్యాన్ని నింపే శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆయుష్షు, ధైర్యం, విజయాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భక్తి, శక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక అయిన హనుమంతుడి స్ఫూర్తితో మనందరం సమాజ అభివృద్ధికి కృషి చేద్దాం. ఆ వాయుపుత్రుని ఆశీస్సులతో ప్రజలందరికీ విజయం, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శైలేష్ సింగ్, బద్దం కృష్ణ గౌడ్, మురళీమోహన్ గౌడ్ బద్దం మనోహర్ గౌడ్, నితీష్ సింగ్, బద్దం ప్రసాద్ గౌడ్, రావుల విట్టల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యమ్మ గూడా లో గ్రామసభ నిర్వహణ-సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం మండలంలోని మాణిక్యమ్మ గూడా గ్రామంలో గ్రామసభను నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ఈ గ్రామసభ నిర్వహించబడిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,అవి గ్రామ ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయో వివరించారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని చర్చించినట్లు తెలిపారు.ముఖ్యంగా విద్యుత్,తాగునీటి సమస్యలు సహా ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణతో పాటు ఉప సర్పంచ్ డి.దయాకర్ రెడ్డి,వార్డు సభ్యులు,ఇంచార్జ్ సూపరింటెండెంట్ రెహమాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ డి.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.


## జల్‌పల్లిలో నిరుపయోగంగా వైకుంఠధామ రథం - ప్రజల ఆగ్రహం




**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**జల్‌పల్లి డివిజన్‌లో మున్సిపాలిటీ కాలంలో లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన వైకుంఠధామ రథం ప్రస్తుతం నిరుపయోగంగా నిలిచిపోయింది.పేద ప్రజలకు ఆఖరి మజిలీ సేవల కోసం తీసుకొచ్చిన ఈ వాహనం అందుబాటులో లేకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యంజల దేవేందర్ మాదిగ,జల్‌పల్లి డివిజన్ ఇంచార్జ్ యంజల శివకుమార్ మాదిగ మాట్లాడుతూ,వెంటనే రథాన్ని మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.ప్రజలకు అవసరమైన ఈ సేవను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## 2బి.హెచ్.కె హౌసింగ్ స్కీమ్‌లో
# వాణిజ్య దుకాణాల వేలం ప్రకటన.

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించబడిన 2బీఎఖ గృహ యూనిట్లను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు జిల్లా కలెక్టర్/ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హౌసింగ్) తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న ఈ గృహాలను "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిలో వేలం వేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ వేలం కార్యక్రమం ఏప్రిల్ 9 మరియు 10,2026 తేదీలలో నిర్వహించబడనుంది.ఉదయం 9:30 గంటల నుండి 11:00 గంటల వరకు ఈఎండి చెల్లించిన అభ్యర్థులు వేలంలో పాల్గొనే అవకాశం ఉంటుంది.జిల్లాలోని తాటిఅన్నారం, పడిగౌడ,తిమ్మాపురం,అబ్బుల్లాపూర్,మంగళ్‌పల్లి,మాన్సాన్‌పల్లి,నారి ్ంగి,శంకర్‌పల్లి వంటి ప్రాంతాల్లో గల గృహ యూనిట్లు ఈ వేలంలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.మొత్తం గృహ యూనిట్ల సంఖ్య గణనీయంగా ఉండగా,వివిధ ధరల పరిధిలో ఈ ఇండ్లు లభ్యమవుతాయని పేర్కొన్నారు.



వేలంలో పాల్గొనదలచిన వారు రూ.36,000 ఈఎండిను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో "జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా" పేరిట చెల్లించాల్సి ఉంటుంది. వేలంలో పొందిన గృహాలను యథాతథ స్థితిలోనే స్వీకరించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం సంబంధిత ఆర్డీవో కార్యాలయాల పరిధిలో నిర్వహించబడుతుందని,మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలని సూచించారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
పిడి హౌసింగ్:9063191168,8712032727
ఆర్డీవో ఇబ్రహీంపట్నం:9000699051
ఆర్డీవో కందుకూరు:95515024223 /7601055677
ఆర్డీవో రాజేంద్రనగర్: 9010546941
ఆర్డీవో చేవెళ్ల: 8008013151

## కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో మార్పు లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలపైనే కాకుండా ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రజాపాలనఉప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ నేహా భాస్కర్ నాయక్ తెలిపారు.మార్చి 6 నుంచి 99 రోజులపాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాలు,వాడల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేయాలని,ఫైళ్ల వేగవంతమైన క్లియరెన్స్,ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డు సభ్యులు చంద్రకళ,లలిత,శారద,సబితా,రాజ్‌కుమార్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాజన్న టీమ్ ఆధ్వర్యంలో చెట్లు నాటిన డీసీ చాముండేశ్వరి.

**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 2** ఎల్లమ్మ బండ వాటర్ రిజర్వాయర్ వద్ద రాజన్న టీమ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి చెట్లు నాటడం జరిగింది. ప్రగతికి మెట్లు పచ్చని చెట్లు అని చెట్లను కాపాడుకోవడం వల్ల అవి మనల్ని మన ఆరోగ్యాన్ని పరిసరాలను కాపాడతాయని నాటిన చెట్లను తొలగించకుండా జాగ్రత్త పడాలని డిసి చాముండేశ్వరి అన్నారు. ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద అసాంఘిక కార్యకలాపాలు మరియు ఆకతాయిలు తరచూ స్థానికులను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి డిసి దృష్టికి తీసుకెళ్లగా అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేయబోతున్నామని రాజన్న టీమ్ వివరించడంతో చెట్లు నాటడం జరిగిందని స్థానిక సమస్యల మీద అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవిని డిసి ప్రశంసించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, బాబు, రాజు, అరుణ్, ఉప్పల రాజు, హరీష్, శివ, లింగన్న, సుమన్ పలువురు పాల్గొన్నారు.




# హర్మ్యాజ్‌పై యూకే చర్చలు- భారత్‌కు ఆహ్వానం - ఇరాన్ సహా అన్ని దేశాలతో టచ్‌లోనే: కేంద్రం

హర్మ్యాజ్ జలసంధిని తెరిపించే అంశంపై చర్చల కోసం భారత్ సహా పలు దేశాలను యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఆహ్వానించిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. గురువారం సాయంత్రం వర్చువల్‌గా జరగనున్న ఈ సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి పాల్గొంటారని తెలిపారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఆయన తెలియజేశారు. ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ, ఇతర ఇంధన ఉత్పత్తులతో కూడిన భారత నౌకలను సురక్షితంగా, అంతరాయం లేకుండా దేశానికి తీసుకొచ్చే అంశంపై ఇరాన్ సహా ఇతర దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ సంప్రదింపుల ఫలితంగానే గత కొన్ని రోజుల వ్యవధిలో 6 భారతీయ నౌకలను సేఫ్‌గా హర్మ్యాజ్ జలసంధిని దాటించగలిగామని రణధీర్ జైస్వాల్ చెప్పారు. అందుకే అన్ని సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోందన్నారు.

'స్వేచ్ఛాయుత, సురక్షిత హర్మ్యాజ్ కోరుకుంటున్నాం'

హర్మ్యాజ్ జలసంధి మీదుగా రాకపోకలు సాగించే నౌకలపై ఇరాన్ దాడులను ఖండిస్తూ బహ్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. భారత్ సైతం అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సముద్ర మార్గంలో వాణిజ్య నౌకల రవాణాకు స్వేచ్ఛాయుత, సురక్షిత పరిస్థితులు ఉండాలని కోరుకుంటుందని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. హర్మ్యాజ్ మీదుగా స్వేచ్ఛాయుత, సురక్షిత స్థితిలో నౌకల రాకపోకలు జరగాలి అనే దానికి భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మొదటి నుంచీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతోందన్నారు. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న అన్ని పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. దీన్నిబట్టి ఐక్యరాజ్యసమితి చర్చలో ఉన్న బహ్రెయిన్ తీర్మానంపై భారత్‌కు ఎలాంటి వైఖరి ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ తీర్మానం ప్రాతిపదికన పశ్చిమాసియా



యుద్ధంలోని సంబంధిత దేశాలతో ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని సభ్యదేశాలు సంప్రదింపులు జరుపుతున్నాయని రణధీర్ జైస్వాల్ గుర్తు చేశారు.

'ఇరాన్‌లోని 204 మంది భారతీయులను కాపాడాం'

"గల్ఫ్ ప్రాంత దేశాల్లో దాదాపు 1 కోటి మంది భారత పౌరులు ఉన్నారు. వాళ్లంతా సేఫ్‌గానే ఉన్నారు. ఆయా దేశాల్లోని భారత పౌరులతో భారత ఎంబసీలు టచ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లోని భారత ఎంబసీలు, భారత నౌకాయాన శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయి. భారత పౌరుల భద్రత, ప్రయోజనాల పరిరక్షణ కోసం మేం అహర్నిశలు శ్రమిస్తున్నాం. గల్ఫ్ దేశాల్లో, హర్మ్యాజ్ జలసంధి వద్ద చోటుచేసుకుంటున్న అన్ని పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఇరాన్‌లోని 204 మంది భారతీయులను భూ సరిహద్దు మార్గంలో అజర్ బైజాన్‌కు పంపాం. వాళ్లంతా అక్కడి నుంచి భారత్‌కు బయలుదేరారు. వీరిలో కొందరు ఇప్పటికే మన దేశానికి చేరుకున్నారు. ఇంకొందరు మార్గం మధ్యలో ఉన్నారు. అక్కడి భారత ఎంబసీ చొరవతోనే ఇది సాధ్యమైంది. ఈక్రమంలో అజర్ బైజాన్ ప్రభుత్వం మనకు బాగా సహకరించింది. అందుకుగానూ భారత ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం. పశ్చిమాసియా సైనిక ఘర్షణ వల్ల గల్ఫ్ దేశాల్లో ఇప్పటివరకు 8 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మరొక భారతీయుడి ఆచూకీ గల్లంతైంది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగ్లాదేశ్, శ్రీలంకలకూ భారత్ ఇంధన వనరులను సప్లై చేస్తోంది" అని రణధీర్ జైస్వాల్ చెప్పారు.

దేశంలో ఇంధన కొరత లేదు- స్వయం సమృద్ధికి భారత్ చర్యలు : గడ్కరీ

దేశంలో ఎలాంటి ఇంధన కొరత లేదని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. దేశ ప్రజలకు ఇంధన కొరత సమస్య ఎదురుకాకుండా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. ఇంధన అవసరాల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ద్వారా ఈ విభాగంలో స్వయం సమృద్ధి కోసం భారత సర్కారు పకడ్బందీ ఏర్పాట్లు చేసిందన్నారు. దీనివల్లే దేశంలో ఎక్కడా ఇంధన కొరత అనేది లేదని గడ్కరీ చెప్పారు. భారత్ వినియోగించే ఇంధన వనరుల్లో 86 శాతాన్ని విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటామని, కానీ ఎలక్ట్రిక్ కార్లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కుల వంటివి ఇంధన స్వయం సమృద్ధికి ఊతమిచ్చాయన్నారు.

దేశంలో ఈ కొత్తరకం వాహనాల సేల్స్ 40 నుంచి 50 శాతం పెరిగాయని గడ్కరీ పేర్కొన్నారు. హైడ్రోజన్ ఆధారిత వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించడంపైనా తాము ఫోకస్ పెట్టామని ఆయన తెలిపారు. 100శాతం ఇథనాల్‌పై నడిచే వాహనాలనూ తీసుకొస్తామని గడ్కరీ వెల్లడించారు. స్వయం సమృద్ధ భారత్‌ను సాధించేందుకు మనం ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించాలన్నారు. సోలార్ పవర్‌పైనా భారత్ ఫోకస్ ఉందని ఆయన చెప్పారు. అసోంలోని నుమాలీఘర్‌లో వెదురు గడ్డితో బయో ఇథనాల్‌ను తయారు చేసే ప్లాంటును ఏర్పాటు చేశామని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం భారత్ పెట్రోలులో 20 శాతం ఇథనాల్‌ను కలుపుతోందని, ఇథనాల్‌తో నడిచే ట్రక్కులు, కార్లను మార్కెట్‌లోకి తీసుకొస్తామన్నారు.

# భార్యతో గొడవ.. ముక్కు, చెంపలు కొరికేసిన కిరాతక భర్త

ఉత్తరప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తన భార్యతో గొడవపడి ఆమె ముక్కు, చెంపలను కొరికి తీవ్రంగా గాయపరిచాడు. ఈ దాడిలో ఆమె ముక్కు భాగం తెగిపోగా, చెంపలపై లోతైన గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫూల్ అనే వ్యక్తికి పానాతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. అయితే, వారి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఘటన జరిగిన రోజు రాత్రి కూడా ఇద్దరి మధ్య వాగ్వాదం జరగగా, అది హింసకు దారితీసింది. కోపంతో ఊగిపోయిన భర్త ఫూల్, భార్య ముఖంపై దాడి చేసి ముక్కు, చెంపలను బలంగా కొరికాడు.తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధితురాలిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ఆమె ముఖంపై వైద్యులు దాదాపు పది కుట్లు వేశారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఝాన్సీలోని మెడికల్ కాలేజీకి రిఫర్ చేశారు. ఆమె ముక్కుకు తీవ్ర గాయం కావడంతో ముఖ కవళికలను పునరుద్ధరించేందుకు ప్లాస్టిక్ సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు.బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,40,744.56 | ₹1,29,015.85 |
| ముంబయి | ₹1,40,470.00 | ₹1,28,948.86 |
| న్యూఢిల్లీ | ₹1,37,487.82 | ₹1,26,030.51 |



# వ్యాపారం

## విమానం మైలేజీ ఎంత ఇస్తుందో తెలుసా..?

# ఒక్కసారి ట్యాంక్ ఫుల్ చేస్తే..



సాధారణంగా ఒక కారు ట్యాంక్ సామర్థ్యం 30 నుండి 50 లీటర్లు ఉంటుంది. కానీ ఆకాశంలో వేగంగా దూసుకుపోయే విమానాల ఇంధన ట్యాంకుల గురించి ఎప్పుడైనా ఆలోచించారా? ఒక పెద్ద విమానం ఒకేసారి వందలాది కార్లకు సరిపడా ఇంధనాన్ని తన ట్యాంక్‌లో నింపుకోగలదు. విమానం పరిమాణం, అది ప్రయాణించే దూరాన్ని బట్టి ఇంధన సామర్థ్యం మారుతుంటుంది. బోయింగ్ 737, ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సుమారు 23,000 నుండి 27,000 లీటర్ల ఇంధనం పడుతుంది. బోయింగ్ 777 సామర్థ్యం ఏకంగా 1,80,000 లీటర్ల వరకు ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమానమైన ఎయిర్‌బస్ ఏ380లో ట్యాంక్ నింపడానికి 3,20,000 లీటర్ల ఇంధనం అవసరం.

**విమానాల్లో వాడేది పెట్రోలా? డీజిలా?**

చాలామంది విమానాలు పెట్రోల్ లేదా డీజిల్‌తో నడుస్తాయని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. పెద్ద జెట్ విమానాలు జెట్-ఏ, లేదా జెట్-ఏ-1 రకానికి చెందిన ఇంధనాన్ని ఉపయోగిస్తాయి. ఇది అత్యంత శుద్ధి చేయబడిన స్వచ్ఛమైన కిరోసిన్. విమానాలు చాలా ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు ఉష్ణోగ్రతలు -40డిగ్రీల కంటే తక్కువకు పడిపోతాయి. అటువంటి స్థితిలో ఇంధనం గడ్డకట్టకుండా ఉండటానికి ప్రత్యేక రసాయనాలను ఇందులో కలుపుతారు. చిన్న పిస్టన్ ఇంజిన్ విమానాలు మాత్రం ఏవ్‌గాస్ అనే పెట్రోల్ లాంటి ఇంధనాన్ని వాడుతాయి.

**గంటకు ఎన్ని వేల లీటర్ల ఖర్చు..?**

ఒక పెద్ద విమానం గాలిలో ఎగురుతున్నప్పుడు గంటకు 5,000 నుండి 12,000 లీటర్ల ఇంధనాన్ని ఖర్చు చేస్తుంది. అంటే సెకన్ల వ్యవధిలోనే లీటర్ల కొద్దీ ఇంధనం కాలిపోతుంది. అందుకే విమానయాన సంస్థలకు ఇంధన ఖర్చే అతిపెద్ద భారం.

**భవిష్యత్తులో విమాన ప్రయాణం భారం కానుందా?**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ముఖ్యంగా ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల వల్ల చమురు సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. దీనివల్ల జెట్ ఇంధనం ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా విమానయాన సంస్థలు మొక్కలు లేదా వ్యర్థాల నుండి తయారు చేసే సుస్థిర విమానయాన ఇంధనం (సాఫ్) వైపు మొగ్గు చూపుతున్నాయి. అయితే ఇది ప్రస్తుతం చాలా ఖరీదైనది కావడంతో భవిష్యత్తులో విమాన టికెట్ల ధరలు సామాన్యులకు మరింత భారమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

## వావ్.. గ్యాస్ సిలిండర్ బుక్ చేసేటప్పుడు

## ఈ చిన్న ట్రిక్ వాడితే రూ. 200 క్యాష్‌బ్యాక్..

# అస్సలు మిస్సవకండి..



నిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సామాన్యులకు ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ పేటీఎం గుడ్ న్యూస్ తెలిపింది. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ సిలిండర్ల ధరలు కూడా మండుతున్న తరుణంలో ఎల్‌పీజీ బుకింగ్‌పై ఏకంగా రూ.200 వరకు క్యాష్‌బ్యాక్ పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. మీరు భారత్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్ లేదా ఇండేన్ .. ఇలా ఏ కంపెనీ సిలిండర్ వాడుతున్నా, పేటీఎం ద్వారా బుక్ చేస్తే ఈ లబ్ధి పొందవచ్చు. ముఖ్యంగా ఏప్రిల్ 1 నుంచి వాణిజ్య గ్యాస్ ధరలు రూ.200 మేర పెరిగిన నేపథ్యంలో గృహ వినియోగదారులకు ఈ ఆఫర్ ఒక గొప్ప వరమని చెప్పవచ్చు.

**క్యాష్‌బ్యాక్ ఎలా పొందాలి?**

మీ మొబైల్‌లో Paytm యాప్‌ను ఓపెన్ చేయండి.

Recharge and Bill Payments విభాగంలో Book Gas Cylinder ఆప్షన్‌ను ఎంచుకోండి.

మీ గ్యాస్ ప్రొవైడర్‌ను ఎంచుకుని, కస్టమర్ నంబర్ లేదా మొబైల్ నంబర్ నమోదు చేయండి.

ఈ ఆఫర్ కింద ప్రతి 2,000వ వినియోగదారుడు రూ. 200 క్యాష్‌బ్యాక్ గెలుచుకునే అవకాశం ఉంటుంది. క్యాష్‌బ్యాక్ నేరుగా మీ ఖాతాలోకి రావాలంటే, మీ బ్యాంక్ అకౌంట్ పేటీఎంకు లింక్ అయి ఉండాలి. ఇది పరిమిత కాల ఆఫర్ మాత్రమే. అలాగే ఒక్క యూజర్‌కు ఒక్కసారి మాత్రమే ఈ అవకాశం లభిస్తుంది. కాగా గ్యాస్ ధరలు ఎప్పుడు పెరుగుతాయో తెలియని ప్రస్తుత పరిస్థితుల్లో, బుకింగ్ చేసే ముందే యాప్‌లోని నిబంధనలను, మీకు వర్తించే క్యాష్‌బ్యాక్ మొత్తాన్ని ఒకసారి క్షుణ్ణంగా తనిఖీ చేసుకోండి.

# క్రీడలు

# ధోనీ.. ముందుగానే!



చెన్నై: గాయంతో ఐపీఎల్-19లో ఆరంభ మ్యాచ్‌కు దూరమైన సీఎస్‌కే మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ అనుకున్న సమయానికంటే ముందే రీఎంట్రీ ఇస్తాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. కండరాల నొప్పితో బాధపడుతూ కనీసం నాలుగువారాలైనా ఆటకు దూరమవుతాడని సీఎస్‌కే వర్గాలు చెప్పినా రెండువారాల్లోపే మహీ కమ్‌బ్యాక్ ఇస్తాడని సమాచారం. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు వైరల్ అవడంతో ధోనీ రీఎంట్రీ ముందుగానే ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అన్నీ కుదిరితే చెన్నై ఆడే మూడో మ్యాచ్ (ఈనెల 11) నాటికి ధోనీ సిద్ధమవుతాడని వినికిడి. అయితే దీనిపై సీఎస్‌కే నుంచి అధికారిక ప్రకటన అయితే వెలువడలేదు.

# రైజింగ్ షో.. కోల్‌కతాపై హైదరాబాద్ ఘన విజయం



## 'ట్రావిషేక్' మెరుపులు

## రాణించిన క్లాసెన్, నితీశ్

కోల్‌కతా: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 227 పరుగుల లక్ష్యఛేదనలో కోల్‌కతా 16 ఓవర్లలో 161 పరుగులకు కుప్పకూలింది. జైదేవ్ ఉనద్కత్(3/21), ఇషాన్ మలింగ(2/14), నితీశ్‌కుమార్(2/17) ధాటికి నిలదొక్కుకోలేకపోయింది. రఘువంశీ(52) మినహా ఎవరూ ఆకట్టుకోలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్.. హెన్రిచ్ క్లాసెన్ (35 బంతుల్లో 52, 4 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 48, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్ (21 బంతుల్లో 46, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులతో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 రన్స్ చేసింది.

**జూలు విదిల్చారు..** పవర్ ప్లేలో ఓపెనర్ల మెరుపులు.. మిడిల్ ఓవర్లలో నిలకడ.. ఆఖర్లో మళ్లీ ధనాధన్.. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ సాగిన తీరిది! మ్యాచ్ ఆరంభం నుంచే ప్రత్యర్థుల మీదకు దండెత్తే ఓపెనింగ్ జోడీ ట్రావిషేక్.. రెండో ఓవర్ నుంచి బాదుడు మంత్రాన్ని జపించింది. ముజరబాని ఓవర్లో హెడ్ రెండు బౌండరీలు బాదగా అభిషేక్ సిక్స్‌తో వీరి దంచుడు మొదలైంది. వైభవ్ మూడో ఓవర్లో అయితే హెడ్ 4, 6, 6, 4తో 21 పరుగులు పిండుకున్నాడు. వరుణ్ నాలుగో ఓవర్లో అభిషేక్ 6, 4, 4, 4తో 25 రన్స్ రాబట్టాడు. త్యాగి ఐదో ఓవర్లో ఫోర్, సిక్స్‌తో హాఫ్ సెంచరీకి చేరువైన హెడ్.. నాలుగో బంతికి గ్రీన్ చేతికి క్యాచ్ ఇవ్వడంతో 82 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇషాన్.. (14) కూడా వస్తూనే హ్యాట్రిక్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కానీ ముజరబాని 9వ ఓవర్లో ఇషాన్‌తో పాటు అభిషేక్ ఔట్ అవడంతో స్కోరువేగం తగ్గింది. ఈ క్రమంలో క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి (39) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపారు. 13-17 ఓవర్లలో కోల్‌కతా బౌలర్లు కట్టడి చేయడంతో సన్‌రైజర్స్ స్కోరువేగం తగ్గినా.. ఆఖర్లో క్లాసెన్, హర్ష్ దూబే (9లి) అండతో స్కోరును 220 మార్కును దాటించాడు.

**కోల్‌కతా ధమాల్:** రికార్డు ఛేదనలో ఫిన్ అలెన్ (7 బంతుల్లో 28, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో కోల్‌కతా కూడా ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించింది. 4, 4, 6, 6, 4తో మొదటి ఓవర్లోనే 24 రన్స్ రాబట్టిన అతడిని రెండో ఓవర్లో దూబె బోల్తా కొట్టించడంతో హైదరాబాద్ ఊపిరి పీల్చుకుంది. రహానే (8)ను ఉనద్కత్, మలింగ బౌలింగ్‌లో గ్రీన్ (2) రనౌట్ అయినా రఘువంశి పోరాడాడు. పరిణితితో కూడిన ఆటతో జట్టును ముందుకు నడిపిన అతడు.. 27 బంతుల్లో వరుసగా రెండో అర్ధశతకాన్ని నమోదుచేశాడు. అయితే రింకూతో సమన్వయం లోపం కారణంగా అతడు రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత నితీశ్ వరుస ఓవర్లలో అనుకుల్, రింకూ (35)ను ఔట్ చేయడంతో ఆ జట్టు ఓటమి దాదాపుగా ఖాయమైంది. ఒక దశలో విజయం వైపు సాఫీగా నడిచిన కోల్‌కతా..హైదరాబాద్ బౌలర్ల సమష్టి ప్రదర్శనతో వికెట్లు కోల్పోయి ఓటమి వైపు నిలిచింది. సునీల్ నరైన్(12), రమణ్‌దీప్‌సింగ్(10)ను మలింగ ఒకే ఓవర్‌లో ఔట్ చేయగా, చక్రవర్తిని క్లీన్‌బౌల్డ్ చేసి కోల్‌కతా ఇన్నింగ్స్‌కు జైదేవ్ ముగింపు పలికాడు.

**సంక్షిప్త స్కోర్లు :** హైదరాబాద్: 20 ఓవర్లకు 226/8 (క్లాసెన్ 52, అభిషేక్ 48, ముజరబాని 4/41, వైభవ్ 2/47); కోల్‌కతా: 16 ఓవర్లలో 161 ఆలౌట్(రఘువంశి 52, రింకూసింగ్ 35, జైదేవ్ 3/21, మలింగ 2/14)

తెహల్కా
శుక్రవారం 03 ఏప్రిల్ 2026

# ‘కరుప్పు’.. సూర్య కమ్ బ్యాక్ పక్కానా?

కోలీవుడ్ స్టార్ హీరోల్లో సూర్య స్టైల్ ప్రత్యేకం. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పూర్తి భిన్నంగా కథాబలమున్న సినిమాలతో పాటు సరికొత్త కథలు, క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న సూర్య గత కొంత కాలంగా వరుస ఫ్లాపులు, డిజాస్టర్లతో సతమతమవుతూ రేసులో వెనబడిపోయారు. ఒక దశలో వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న సూర్య ఇప్పుడు సరైన హిట్ల కోసం ఎదురు చూస్తున్నాడు. జైభీమ్ తరువాత సూర్య హిట్టు మాట విని ఏళ్లు గడుస్తున్నాయి. సామాజిక సమస్య నేపథ్యంలో చేసిన ఈటీ ఫలితాన్ని ఇవ్వలేదు.
రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తే అందులో రూ.100 కోట్లు మాత్రమే తిరిగి రాబట్టి డిజాస్టర్‌గా బాప్ అనిపించుకుంది. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా చేసిన రెట్రో కూడా ఇదే ఫలితాన్ని అందించి సూర్యని ఆలోచనలో పడేసింది. దీంతో కంగారుపడిన సూర్య ఆలోచించి అడుగులు వేయడం మొదలు పెట్టారు.
రిలీజ్ లేట్ సక్సెస్ కోసం ఆర్జే బాలాజీ చెప్పిన కరుప్పు కథని నమ్మి రూటెడ్ స్టోరీతో సినిమా చేశారు. త్రిష కథానాయికగా నటించిన ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయినా ప్రస్తుతం ఉన్న పోటీ దృష్ట్యా మేకర్స్ ఈ మూవీ రిలీజ్‌ని మే 14కు వాయిదా వేశారు. దీనితో పాటు తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలిసి తెలుగు స్ట్రెయిట్ ఫిల్మ్ విశ్వనాథ్ అండ్ సన్స్ చేశారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. త్వరలోనే రిలీజ్ డేట్‌ని మేకర్స్ ప్రకటించే అవకాశం ఉంది. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్లో ఉన్న సూర్య స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. పక్కా రూటెడ్ స్టోరీతో చేసిన కరుప్పుతో సూర్య కమ్ బ్యాక్ ఇస్తాడనే చర్చ కోలీవుడ్‌లో నడుస్తోంది. దానికి ప్రధాన కారణం ఈ మూవీ ప్రీరిలీజ్ బిజినెస్ ఇప్పటికే రూ.110 కోట్లు దాటింది. ఇందులో మ్యూజిక్ రైట్స్‌ని



థింక్ మ్యూజిక్ ఇండియాకు ఇచ్చేశారు. ఇక సౌత్ శాటిలైట్ హక్కుల్ని జీ నెట్ వర్క్‌కి భారీ మొత్తాన్ని అమ్మేశారు. అంతే కాకుండా హిందీ శాటిలైట్ రైట్స్ అండ్ డిజిటల్ హక్కుల్ని జయంతి లాల గడకు చెందిన పెన్ స్టూడియో సొంతం చేసుకుంది. ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని భారీ మొత్తానికి అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. సినిమా మే 14న వస్తుందని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ వారు అధికారికంగా ప్రకటించడంతో థియేట్రికల్ బిజినెస్‌కు సంబంధించిన ఎంక్వైరీలు తమిళనాడు , ఏపీ, తెలంగాణ, కర్ణాటక అండ్ ఓవర్సీస్ నుంచి భారీ స్థాయిలో మొదలైనట్టుగా కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. త్వరలోనే థియేట్రికల్ బిజినెస్ కూడా పూర్తి చేసి టీమ్ ఏప్రిల్ నుంచి ప్రమోషన్స్‌ని గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. బిజినెస్ ప్లాన్ చూస్తుంటే సూర్య కరుప్పుతో గట్టిగానే కమ్ బ్యాక్ ఇచ్చేలా ఉన్నాడని తెలుస్తోంది.

# తమన్నా‘వ్వాన్’పై తాజా అప్‌డేట్..






మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన కెరీర్‌ను మళ్లీ గాడిలో పెట్టేందుకు ‘వ్వాన్’ అనే ఇంటెన్స్ ఫోక్ థ్రిల్లర్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్న ఈ సినిమా మే 15న సమ్మర్ కానుకగా విడుదల కావాల్సి ఉండగా, తాజాగా వాయిదా పడింది. విజువల్ ఎఫెక్ట్స్ పనులు పెండింగ్‌లో ఉండటంతో మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ లేట్ తమన్నాకు ప్లస్ అవుతుందా? బాలీవుడ్ ట్రేడ్ లెక్కలు ఏం చెబుతున్నాయి? ఆ వివరాలు మీకోసం. నిజానికి ఈ చిత్రాన్ని మే 15న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ముఖ్యంగా గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడంతో సినిమాను వాయిదా వేయక తప్పలేదు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆగస్టు 28న విడుదల కానుంది.

రక్షాబంధన్ పండుగ వీకెండ్‌ను క్యాష్ చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తోంది. సమ్మర్ మిస్ అయినా, లాంగ్ వీకెండ్ కలెక్షన్లకు బాగా ప్లస్ అవుతుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. తమన్నా ఆశలన్నీ ‘వ్వాన్‘ మీదనే: ఒకప్పుడు సౌత్, నార్త్ అని తేడా లేకుండా వరుస సినిమాలతో బిజీగా ఉన్న తమన్నాకు ప్రస్తుతం సరైన హిట్ పడి చాలా కాలమైంది. ఇక హీరోయిన్‌గా అవకాశాలు తగ్గుతున్న తరుణంలో వెబ్ సిరీస్‌లు, స్పెషల్ సాంగ్స్‌తో బండి లాగిస్తున్న మిల్కీ బ్యూటీకి ఇప్పుడు ఒక సోలో హిట్ చాలా అవసరం. ఇక గతంలో చేసిన ‘ఓదెల 2’ ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, ఇప్పుడు ఈ అడవి నేపథ్యంలో సాగే ఫోక్ థ్రిల్లర్‌పైనే ఆమె ఫుల్ హోప్స్ పెట్టుకుంది. అనుష్కకు ‘అరుంధతి’ లాగా, ఈ సినిమా తన ఇమేజ్‌ను మారుస్తుందని ఆమె ఆశిస్తోంది. హారర్ జోనర్‌కు నార్త్‌లో విపరీతమైన క్రేజ్: ప్రస్తుతం బాలీవుడ్ మార్కెట్‌లో ఫోక్ హర్రర్ సినిమాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. రీసెంట్‌గా వచ్చిన ‘స్త్రీ 2’ వంటి చిత్రాలు రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు సృష్టించాయి. ‘వ్వాన్’ సినిమా కూడా అదే తరహాలో ఇంటెన్స్‌గా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇక సిద్ధార్థ్ మల్హోత్రాకు ఉన్న ఫాలోయింగ్, దానికి తోడు మంచి కంటెంట్ తోడైతే ఈ సినిమా సుమారు రూ. 150 నుంచి 200 కోట్ల రేంజ్‌లో బిజినెస్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కలు గనుక నిజమైతే తమన్నా మళ్ళీ టాప్ లీగ్‌లోకి వెళ్లడం ఖాయం. సరికొత్త లుక్‌లో తమన్నా మెరుస్తుందా?: బాలాజీ మోషన్ పిక్చర్స్ నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో మనీష్ పాల్, సునీల్ గ్రోవర్, శ్వేత తివారీ వంటి పాపులర్ నటులు కూడా ఉన్నారు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, తమన్నా ఈ సినిమాలో నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలో కనిపించబోతోంది. ఇక విజువల్ ఎఫెక్ట్స్ కోసం తీసుకుంటున్న ఈ అదనపు సమయం సినిమా క్వాలిటీని పెంచుతుందని మేకర్స్ చెబుతున్నారు. మరి ఆగస్టు 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ థ్రిల్లర్ తమన్నా కెరీర్‌ను మళ్ళీ ఏ రేంజ్‌కు తీసుకెళ్తుందో చూడాలి.

# వరుస ఫ్లాప్స్ తర్వాత కృతిశెట్టికి గోల్డెన్ ఛాన్స్?



టాలీవుడ్‌లో మల్టీస్టారర్ సినిమాలపై బాగా దృష్టి పెరుగుతున్న తరుణంలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. ఈసారి ఆయన దగ్గుబాటి వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లను ఒకే తెరపైకి తీసుకురాబోతుండటం విశేషం. ఎంటర్టైన్మెంట్ కథలతో వరుస సక్సెస్‌లు అందుకున్న అనిల్ రావిపూడి ఈ కాంబినేషన్‌ను ఎలా మలచబోతున్నారనే ఆసక్తి ఇండస్ట్రీ వర్గాల్లో నెలకొంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జోరుగా సాగుతోంది. కథలో ఇద్దరు హీరోలకు సమాన ప్రాధాన్యం ఉంటుందని, ఫ్యామిలీ, కామెడీ, ఎమోషన్స్ మేళవించిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనుందని సమాచారం. వెంకటేష్‌కు అనిల్ రావిపూడితో ఇప్పటికే ఉన్న హిట్ ట్రాక్ రికార్డ్ ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. మెయిన్ హీరోయిన్‌గా కీర్తి సురేష్ పేరు పరిశీలనలో ఉండగా, మరో కథానాయికగా కృతి శెట్టి ఎంపిక అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతి శెట్టి కనిపించే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. ఉప్పెన సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి, ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు లాంటి హిట్లలో నటించి మంచి గుర్తింపు సంపాదించింది. టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో కోలీవుడ్ వైపు అడుగులు వేసిన కృతి, అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇప్పటికే కొన్ని తమిళ ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉండగా, ఇప్పుడు ఈ మల్టీస్టారర్ చేస్తే ఇది కృతికి టాలీవుడ్ లో మంచి కంబ్యాక్ ప్రాజెక్టు అయ్యే అవకాశముంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన సినిమాల్లో ఇప్పటివరకు ఫ్లాపులు లేవు. ఆయన తీసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టడంతో పాటు ప్రేక్షకులను అలరించింది. ఈ నేపథ్యంలో ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్ కృతికి కంబ్యాక్ అవకాశాన్ని అందించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జూన్ లో సెట్స్ పైకి కాగా ఈ సినిమాను జూన్ నెలలో సెట్స్‌పైకి తీసుకెళ్లేలా అనిల్ ప్లాన్ చేస్తున్నారట. షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసి, ఈ ఏడాది చివరికల్లా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ముగించాలనే లక్ష్యంతో యూనిట్ ముందుకు సాగుతోంది. 2027 సంక్రాంతి కానుకగా సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రణాళికలు రచిస్తున్నారు. అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వార్తలు ఇప్పటికే సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ మల్టీస్టారర్ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

# జేజమ్మగా శ్రీలీల?



2009లో ‘అరుంధతి’గా బాక్సాఫీస్ వద్ద అనుష్క చేసిన హంగామా అందరికీ తెలిసిందే. అనుష్కను నేటికీ అంతా జేజమ్మ అని ముద్దుగా పిలుచుకుంటారు. ఆమె ఇమేజ్‌పై ఆ పాత్ర ప్రభావం అలాంటిది. సినిమా వచ్చి 17 ఏండ్లయినా గద్వాల్ రాణిగా అనుష్క కనపరచిన రాజసం ఎవరూ మరిచిపోలేదు. అలాంటి ఈ సినిమాను బాలీవుడ్‌లో పునర్నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. టాలీవుడ్ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించనున్న ఈ చిత్రంలో ‘అరుంధతి’గా శ్రీలీల నటించనున్నట్టు సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. తమిళ దర్శకుడు మోహన్‌రాజాను దర్శకుడిగా పరిశీలిస్తున్నారట. ఇదిలావుంటే.. అసలు జేజమ్మ పాత్రకు శ్రీలీల న్యాయం చేయగలదా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో ఉత్పన్నమవుతున్నాయి. రీమేక్ చేసే బదులు, సీక్వెల్ చేస్తే బావుంటుందని మరికొందరు నెటిజన్స్ సలహాలు కూడా ఇస్తున్నారు. అసలు ఈ వార్తలో నిజం ఎంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# వృషకర్మ కోసం నాగచైతన్య మాస్ మేకోవర్.?

అక్కినేని నాగచైతన్య తన కెరీర్‌లో ఎన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రం ‘వృషకర్మ’ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ‘విరూపాక్ష’ వంటి సంచలన విజయాన్ని అందించిన దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ మిథికల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో చైతన్య ఒక సాహసోపేతమైన నిధి వేటగాడి పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన చేస్తున్న శారీరక మార్పులు ప్రస్తుతం పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు, స్ట్రెంత్ ట్రైనింగ్ మరియు స్విమ్మింగ్ వంటి వ్యాయామాలతో తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్న చైతన్య, రీసెంట్‌గా విడుదలైన ఫోటోల్లో సిక్స్ ప్యాక్ ఆబ్స్‌తో ‘బీస్ట్ మోడ్’లో కనిపిస్తూ అభిమానులను ఆశ్చర్యపరిచారు. పురాతన రహస్యాలు, క్షుద్ర శక్తులు మరియు ఆధ్యాత్మిక అంశాల నేపథ్యంలో సాగే ఈ భారీ బడ్జెట్ చిత్రంలో ఆయన ‘అర్జున్’ అనే పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. చైతన్య కెరీర్‌లోనే అత్యధిక నిర్మాణ వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా థియేట్రికల్ హక్కులు ఇప్పటికే సుమారు 45 కోట్ల రూపాయలకు అమ్ముడైనట్లు సమాచారం. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు స్పర్ష్ శ్రీవాస్తవ విలన్‌గా మరియు సీనియర్ నటుడు జయరాం కీలక పాత్రలో నటిస్తున్నారు. ‘కాంతార’ ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా గ్లింప్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ అంచనాలను పెంచేసింది. ‘తండేల్’ తర్వాత ఈ భారీ ప్రాజెక్టుతో బాక్సాఫీస్ వద్ద మరో పెద్ద హిట్ కొట్టడమే లక్ష్యంగా చైతన్య పక్కా ప్లానింగ్‌తో ముందుకు సాగుతున్నారు.






# ఎగురుతున్న విమానంలో యాక్షన్?

దేశంలో నిర్మితమవుతున్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రాల్లో ఎన్టీఆర్–ప్రశాంత్‌నీల్ కలయికలో రూపొందుతున్న ‘డ్రాగన్‘(వర్కింగ్ టైటిల్) ఒకటి. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమాపై వినిపిస్తున్న విశేషాలు ఆడియన్స్‌లో అంచనాలను పెంచుతున్నాయి. తాజాగా ఈ సినిమా ఇంటర్వెల్‌కి ముందు వచ్చే యాక్షన్ సీక్వెన్స్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎగురుతున్న ఫ్లైట్‌లో ఈ యాక్షన్స్ ఎపిసోడ్‌ని ప్లాన్ చేశారట దర్శకుడు ప్రశాంత్‌నీల్. హాలీవుడ్ రేంజ్‌లో గ్రాండ్ విజువల్స్‌తో ఈ ఎపిసోడ్ ఉండబోతున్నదని, గ్రీన్‌మ్యాట్‌లో కాకుండా, రియల్‌గా ఎగురుతున్న విమానంలోనే ఈ ఎపిసోడ్‌ని షూట్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. కేవలం ఎలివేషన్ కోసమే కాకుండా, కథలో కీలకమైన మలుపుగా ఈ ఎపిసోడ్ ఉంటుందట. ఎపిసోడ్ ఎండింగ్‌లో బలమైన ట్విస్ట్ కూడా ఉంటుందట. ఇప్పటివరకూ ప్రశాంత్‌నీల్ సినిమాలు బ్లాక్ అండ్ గ్రే టింట్‌తో గంభీరమైన మోడ్‌లో సాగాయి. ఈ సినిమా మాత్రం దానికి భిన్నంగా కలర్‌ఫుల్ విజువల్స్‌తో ఉంటుందట. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడం కోసమే ఈ మార్పు అని చిత్రబృందం చెబుతున్నది. మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రంలో రుక్మిణీవసంత్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com